సాక్షి తిరుపతి

శుక్రవారం ၊ 10 ၊ ఫిబ్రవరి ၊ 2023



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.59,390
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,305
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.69,600
రిటైల్ వెండి గ్రాము	రూ.71.60

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	33	17
చిత్తూరు	34	17
తిరుమల	30	14
గూడూరు	33	19
నగరి	33	18



విశేష పూజలు

శ్రీకాళహస్తి: ఆలయంలో వెలసిన మేధో గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా వినాయకపూజ, కలశ పూజ, వైదిక కైంకర్యాలను వైభవంగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

సూళ్లూరుపేట రీజియన్‌లో ఈఎస్‌ఐ ఆస్పత్రి



ఈఎస్‌ఐ డైరెక్టర్ జనరల్‌తో ఎంపీ గురుమూర్తి

తిరుపతి మంగళం : సూళ్లూరుపేట రీజియన్‌లో వంద పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని, అదే ఆస్పత్రి భవిష్యత్‌లో 300 పడకలతో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేవిధంగా ఈఎస్‌ఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజేంద్రకుమార్ ఆమోదం తెలిపారని తిరుపతి ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఢిల్లీలో ఈఎస్‌ఐసీ డైరెక్టర్ జనరల్‌ను కలిసి ఆస్పత్రి నిర్మాణంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో 8 కొత్త ఈఎస్‌ఐ ఆస్పత్రులు నిర్మించనున్నట్టు వెల్లడించారు.

రహదారుల నిర్మాణంపై సమీక్ష

తిరుపతి అర్బన్: రైల్వే, జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ, పరిహారం పంపిణీ, బడ్జెట్ విడుదల తదితర అంశాలపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంజీ, న్యూఢిల్లీ నుంచి కేంద్ర అధికారులు, అన్ని రాష్ట్రాల ముఖ్యకార్యదర్శులు కలెక్టర్లు, జేసీలు, జాతీయ రహదారుల అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా నుంచి జేసీ డీకే బాలాజీ హాజరయ్యారు. తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైన్‌కు సంబంధించిన 250 ఎకరాలకు సంబంధించిన పరిహారంపై చర్చించారు.

సర్వేలో స్పష్టత ఉండాలి

తిరుపతి అర్బన్: వైఎస్సార్ జగనన్న భూహక్కు–భూరక్ష పథకానికి సంబంధించి సర్వేలో స్పష్టత ఉండాలని జేసీ డీకే బాలాజీ ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో సర్వేపై పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 20 నాటికి గ్రౌండింగ్ పూర్తి చేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. కలెక్టరేట్‌లోని జి సెక్షన్ సూపరింటెండెంట్ భార్గవి పాల్గొన్నారు.

యువగళం గండాలు

గండాలు.. కన్నీటి సుడిగుండాల మధ్య లోకేష్ పాదయాత్ర సాగుతోంది. నాయకులకే కాదు.. అటు కార్యకర్తలు, అధికారులకు సైతం ప్రాణసంకటంగా మారింది. తమపైనే ఆధారపడ్డ కుటుంబాలకు తీరని శోకం మిగులుతోంది. యువగళం పాదయాత్ర ప్రారంభమైన మొదటి రోజే తారకరత్న గుండెపోటుతో కుప్పకూలిపోగా.. 14వ రోజు మరో రూపంలో అపశ్రుతి ఎదురైంది. తోపులాటలో విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ గుండె ఆగిపోయింది. ఇక అరుపులు.. కేకలు, తోపులాటల మధ్య మరో కార్యకర్త త్రిశూలంపై పడి తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. ముున్ముందు ఎన్ని అనర్థాలు ఎదురవుతాయో.. ఎంతమంది ప్రాణాలు పోతాయోనని నాయకులు, కార్యకర్తల గుండెల్లో గుబులు పట్టుకుంది.

- మొదటి రోజు తారకరత్నకు గుండెపోటు
- 14వ రోజు మరో అపశ్రుతి
- తోపులాటలో ఊపిరాడక హెడ్‌కానిస్టేబుల్ మృతి
- మరోఘటనలో త్రిశూలంపై పడి టీడీపీ కార్యకర్తకు గాయాలు
- ప్రాణ సంకటంగా మారిన లోకేష్ పాదయాత్ర
- ఫ్లాప్ టాక్ నుంచి బయటపడేందుకు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతదేహం వద్ద బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు



తోపులాటలో త్రిశూలం మీద పడి గాయపడిన లోకనాథం

టీడీపీ కార్యకర్తకు తీవ్ర గాయాలు

గంగాధరనెల్లూరు మండలం, పోటుకృష్ణమ్మపల్లికి చెందిన లోకనాథం (47) లోకేష్ పాదయాత్రలో పాల్గొని తీవ్రంగా గాయపడ్డాడు. ముత్యాలమ్మగుడి వద్ద పాదయాత్ర సాగుతుండగా కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పక్కనే ఉన్న త్రిశూలంపై లోకనాథం పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే టీడీపీ నేతలు గుట్టుచప్పుడు కాకుండా అతన్ని చిత్తూరుకు తీసుకెళ్లారు. లోకనాథం ఫొటోలు తీయడానికి, అతని గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించిన మీడియాను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. లోకనాథం పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని గోప్యంగా ఉంచారు. రహస్య సమాచారం మేరకు లోకనాథం ఆరోగ్యం విషమంగా ఉన్నట్టు సమాచారం.



పాలసముద్రం మండలం, రంగాపురం వద్ద మద్యం సేవించి పడిపోయిన టీడీపీ కార్యకర్త

జనం లేరు..తరలించాలి సారూ!

గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో లోకేష్ యాత్ర ప్రారంభం కాగా.. ఆ పార్టీ అగ్రనేతలకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం అటు ప్రధాన మీడియాతో పాటు సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. గతంలో పార్టీ లేదు.. బొక్కలేదు అన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇప్పుడు 'చిత్తూరు జిల్లాలో యువగళం యాత్రకు జనం రాకపోవడంతో అధినేత, నేను చాలా బాధపడ్డాం' అని చెప్పడం సంచలనంగా మారింది. జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టిబాబుకు ఫోన్‌చేసి యాత్రకు జనాన్ని తరలించాలని.. ఎంత డబ్బయినా పెట్టి 300 వాహనాల వరకు ఉండేలా జాగ్రత్తపడాలని సూచించారు. వీరి మధ్య సాగిన సంభాషణకు సంబంధించిన ఆడియో లీక్ అవ్వడంతో టీడీపీ శ్రేణులు షాక్‌కు గురయ్యారు. లోకేష్ పాదయాత్ర డొల్లతనం బయటపడిందని జనం చర్చించుకుంటున్నారు.



పాలసముద్రం మండలంలో జనాలు లేక వెలవెలబోతున్న బహిరంగ సభ

సాక్షి టాస్క్‌ఫోర్స్, తిరుపతి: మునిగిపోతున్న నావను తెడ్డేసి పైకిలేపాలని టీటీడీ అధిష్టానం సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇందులో భాగంగానే యువగళం పేరుతో పార్టీ పేరునూ స్పష్టంగా పలకలేని నారా లోకేష్‌బాబును పాదయాత్రకు దింపింది. ఆయన పాదయాత్ర ప్రారంభించిన నాటి నుంచి తరచూ అపశ్రుతులు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. సినీ నటుడు నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుతో కర్ణాటక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తాజాగా గురువారం గంగాధరనెల్లూరు నియోజకవర్గానికి పాదయాత్ర చేరుకోగా.. అక్కడ టీడీపీ కార్యకర్తలు, నాయకుల తోపులాటలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ రమేష్(56) ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. చికిత్స కోసం చిత్తూరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

రోడ్డుపై బైఠాయించి.. కార్యకర్తలను పురమాయించి

లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం గంగాధరనెల్లూరు మండలం.. సమిసిరెడ్డిపల్లికి చేరుకుంది. అక్కడ రహదారిపై బహిరంగ సభకు పోలీసులు అనుమతించకపోవడంతో లోకేష్ రగిలిపోయారు. సమిసిరెడ్డిపల్లి రహదారిపైనే సభ పెట్టేందుకు కార్యకర్తలను పురమాయించారు. కార్యకర్త నుంచి మైక్ తీసుకునేందుకు ప్రయత్నం చేయగా.. లంచ్ బ్రేక్ ఏర్పాటు చేసిన ప్రాంతానికి వెళ్లి ప్రసంగించాలని డీఎస్పీ శ్రీనివామూర్తి సూచించారు. అయినా లోకేష్ వినకుండా రోడ్డుపై బైఠాయించారు. కార్యకర్తలందర్నీ రోడ్డుకు అడ్డుగా కూర్చోవాలని ఆదేశించారు. రాకపోకలకు ఇబ్బంది అవుతుందని పోలీసులు పలుమార్లు ప్రాధేయపడినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో పోలీసులు, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఒకానొక దశలో పోలీసులపై టీడీపీ నేతలు తిరగబడి దాడిచేసేందుకు యత్నించారు. తనకు చట్టం తెలుసంటూ పోలీసులపై లోకేష్ ఊగిపోయారు. మీ అంతుచూస్తానంటూ చిందులేశారు. ఈ పరిస్థితుల్లో అక్కడే విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం



తిరుపతి అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని ఉద్యోగులకు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్‌మీనా శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలెక్టర్లకు పలు ఆదేశాలిచ్చారు. ఆ మేరకు కలెక్టర్, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి, డీఆర్వో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశమయ్యారు. మార్చి 16వ తేదీన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్‌కు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందన్నారు. 16న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ నెల 16వ తేదీన నోటిఫికేషన్ జారీ, 27న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి ఎన్నికల నియమావళి అమల్లోకి రానుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 23వ తేదీకి పూర్తవుతుందన్నారు. గత ఏడాది డిసెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్ ప్రకారం ఉపాధ్యాయ ఓటర్లు 5,882, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలు 38, గ్రాడ్యుయేట్ ఓటర్లు 86,906, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలు 62గా ఉన్నట్టు తెలిపారు. సమావేశంలో తిరుపతి, గూడూరు, సూళ్లూరుపేట ఆర్డీవోలు వీ.కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని ఎలక్షన్ తహసీల్దార్ పరమేశ్వరస్వామి పాల్గొన్నారు.


క్యాన్సర్ స్క్రీనింగ్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ

తిరుపతి అర్బన్: క్యాన్సర్ స్క్రీనింగ్‌పై సచివాలయ స్థాయిలో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. డీఈఓ శేఖర్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, మెప్మా పీడీ రాధమ్మ పాల్గొన్నారు.


విజయోస్తు



156.3 కేజీల బరువు కలిగిన ఈఓఎస్-07 ఉపగ్రహం



8.7 కేజీలు ఆజాదీశాట్ -2 ఉపగ్రహం



10.2 కేజీల బరువు కలిగిన యూఎస్‌ఏకు చెందిన జానుస్-01 ఉపగ్రహం

- నేడే స్మాల్ శాటిలైట్ లాంఛింగ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ డీ2) ప్రయోగం
- షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి గగనతలానికి

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) లోని మొదటి ప్రయోగవేదిక నుంచి శుక్రవారం ఉదయం 9.18 గంటలకు స్మాల్ శాటిలైట్ లాంఛింగ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ డీ2) ప్రయోగించేందుకు సర్వం సిద్ధం చేశారు. ప్రయోగాన్ని 15 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 2.18 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించనున్నారు.

అపజయం..విజయానికి సోపానం!

గత ఏడాది ఆగస్టు 7న చేసిన ఎస్ఎస్ఎల్‌వీ డీ1 ప్రయోగం విఫలమైంది. అందుకని ఈ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ ఆధ్వర్యంలో సహచర శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. గత ప్రయోగంలో రెండు ఉపగ్రహాలను పంపగా.. ప్రస్తుత ప్రయోగంలో మూడు ఉపగ్రహాలను పంపిస్తున్నారు. ఇందులో జానుస్–01 అనే ఉపగ్రహం అంటారిస్ సంస్థ యూఎస్ఏకి చెందిన ఉపగ్రహం కావడం విశేషం. ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ కూడా వాణిజ్యపరమైన ఉపగ్రహాలను పంపేందుకు జానుస్–1తోనే ప్రారంభం కావడం కూడా విశేషమే. మిగిలిన రెండు ఉపగ్రహాలు మనదేశానికి చెందినవే. ఇందులో ఇస్రో రూపొందించిన ఎర్త్ అబ్జ ర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్-07) ఉపగ్రహం కాగా, స్పేస్ కిడ్జ్ ఇండియా పేరుతో 750 మంది మహిళా విద్యార్థులు రూపొందించారు. ఈ మూడు ఉపగ్రహాలను భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని లియో ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

ఈఓఎస్–07 ఉపగ్రహంతో ఉపయోగం

ఇస్రో పూర్తిస్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో 156.3 కేజీల బరువుతో రూపొందించిన అతి చిన్న ఉపగ్రహమిది. భూ పరిశీలన కోసం ఉపయోగించే ఉపగ్రహం కాబట్టి దీనికి ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్–07) అనే నామకరణం చేశారు. ఈ ఉపగ్రహం భూమికి తక్కువ దూరం ఎత్తులో ఉండి అత్యంత అధునాతనమైన సమాచారాన్ని అందిస్తుంది. అధిక ప్రాదేశిక రిజల్యూషన్‌తో కూడిన ఆప్టికల్ రిమోట్‌సెన్సింగ్ ఉపగ్రహమిది. భూమి మీద ఉన్న వాతావరణ పరిస్థితులను అంటే భౌగోళిక–పర్యావరణంపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ సమాచారాన్ని చేరవేస్తుంది. ముఖ్యంగా అటవీ, వ్యవసాయం, భూమి స్వభావం, నీరు, నేల తీరు అధ్యయనాలకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తుంది. మైక్రోశాట్ ఉపగ్రహాల్లో ఇది అత్యంత అధునాతనమైన టెక్నాలజీని అందించే ఉపగ్రహం కావడం విశేషం. ఈ ఉపగ్రహం కేవలం ఒక్క సంవత్సరమే సేవలందిస్తుంది.



షార్‌లో యోగానికి సిద్ధంగా ఉన్న స్మాల్ శాటిలైట్ లాంఛింగ్ వెహికల్ ఉపగ్రహ వాహకనౌక

ఆజాదీశాట్–2 ఉపయోగం

గత ఏడాది ఆగస్టు 7న నిర్వహించిన ఎస్ఎస్ఎల్‌వీ డీ1 ప్రయోగంలో పంపించిన ఆజాదీశాట్–1 విఫలమైంది . మరోమారు ఆజాదీశాట్–2 ఉపగ్రహాన్ని స్పేస్ కిడ్జ్ ఇండియా పేరుతో 750 మంది విద్యార్థినులు చేశారు. ఈ ఉపగ్రహం ఆరు నెలలు సేవలందిస్తుంది. 8.7 కేజీల ఆజాదీశాట్‌లో 75 పేలోడ్స్‌ను ఏకీకృతం చేశారు. ఈ ఉపగ్రహంలో ఉష్ణోగ్రత సెన్సార్లు, రేడియేషన్ కౌంటర్లు, సోలార్ ప్యానెల్ సహాయంతో చిత్రాలను క్లిక్ చేయడానికి సెల్ఫీ కెమెరాలు, దీర్ఘ శ్రేణి కమ్యూనికేషన్ ట్రాన్స్‌పాండర్లు అమర్చారు.

ఆశీస్సులు అందించు తల్లీ..!

– చెంగాళమ్మ సేవలో ఇస్రో చైర్మన్

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ గురువారం దర్శించుకుని రాకెట్ ప్రయోగానికి అమ్మవారి ఆశీస్సులు కావాలని కోరారు. ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఆలయ గౌరవ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వినాయకుడు, సుబ్రమణ్యస్వామి వద్ద పూజలు చేశారు. తర్వాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఇస్రో చైర్మన్‌కు ఆశీస్సులను అందజేసి ఘనంగా సత్కరించారు.



చెంగాళమ్మ అమ్మవారి ఆలయంలో ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్‌ను ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

నాలుగు నెలల్లో నాలుగు ప్రయోగాలు

ఈ ఏడాది జూన్ నెలాఖరులోపు నాలుగు ప్రయోగాలను చేయబోతున్నట్టు ఇస్రో చైర్మన్ తెలిపారు. ఆయన చెంగాళమ్మ ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్ఎల్‌వీ డీ2 శుక్రవారం ఉదయం 9.18 గంటలకు ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. వాణిజ్యపరంగా ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని స్మాల్ శాటిలైట్ లాంఛింగ్ వెహికల్‌ను తెరమీదకు తెచ్చామని వెల్లడించారు. రాబోయే నాలుగు నెలల్లో అంటే మార్చినెలలో ఎల్‌వీఎం3 ఎం3 రాకెట్ ద్వారా వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఇప్పటికే రెండో ప్రయోగవేదికపై అనుసంధానం పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏప్రిల్‌లో మరోమారు ఎస్ఎస్ఎల్‌వీ డీ3, మేలో పీఎస్ఎల్‌వీ సీ 55, జూన్‌లో గగన్‌యాన్‌కు సంబంధించి ప్రయోగాత్మకమైన ప్రయోగం జరుగుతుందన్నారు. మొత్తానికి ఈ ఏడాదిలో 11 ప్రయోగాలు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఆయనతో పాటు షార్ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, బోర్డు సభ్యులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, వంకా దినేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

శాసనమండలి పోరు ఆరంభం

- షెడ్యూల్ జారీ చేసిన భారత ఎన్నికల సంఘం
- కసరత్తు ప్రారంభించిన జిల్లా యంత్రాంగం
- ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రకియ చిత్తూరు నుంచే ..
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



కలెక్టర్ కార్యాలయం చిత్తూరు

సాక్షి, చిత్తూరు: శాసనమండలి (ఎమ్మెల్సీ) పోరుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నగరా మోగించింది. ఆ షెడ్యూల్లో ఎన్నికల కసరత్తు వివరాలను క్షుణ్ణంగా పేర్కొంది. ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు గ్రాడ్యుయేట్, టీచర్, లోకల్ అథారిటీ ఎమ్మెల్సీ ల పదవీ కాలం ముగియడంతో ఎన్నికకు ఈసీ షెడ్యూల్ జారీ చేసింది. ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు (తూర్పురాయలసీమ), లోకల్ అథారిటీ స్థానాలకు ఎన్నికల కసరత్తు చిత్తూరు జిల్లా కేంద్రం నుంచి నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలతో కథనం.

23 లోపు నామినేషన్

ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా యండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా విఠపు బాలసుబ్రహ్మణ్యం పదవీకాలం ఈ ఏడాది మార్చి 29వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీచేసింది. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి (ఆర్వో)గా కలెక్టర్ హరినారాయణన్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా డీఆర్‌వో రాజశేఖర్‌ను ఎన్నికల సంఘం నియమించింది. ఇదే విధంగా చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీగా బీ.ఎన్.రాజసింహులుకు ఈ ఏడాది మే 1వ తేదీతో పదవీకాలం ముగియనుంది. దీంతో ఆ స్థానాలకు ఎన్నికల నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను నియమించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మండల ప్రజాపరిషత్ సభ్యులు (ఎంపీటీసీ), జిల్లా ప్రజాపరిషత్ సభ్యులు (జెడ్పీటీసీ), మునిసిపల్ కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉంటారు. ఈ ఎన్నికలకు ప్రతి డివిజన్‌కు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల 16న నోటిఫికేషన్‌ను జారీచేయనున్నారు. నామినేషన్లను ఈ నెల 23వ తేదీలోపు దాఖలు చేయాలి. జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీలు అయితే రూ.5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది.


కసరత్తు ప్రారంభం

ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు (పాత జిల్లాల ప్రాతిపదికన) నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కలెక్టరేట్ అధికారులు కసరత్తు ప్రారంభించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 320, టీచర్స్ ఎన్నికలకు 175 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం గ్రాడ్యుయేట్లు–3,83,061 మంది, టీచర్లు–26,888 మంది ఓటు హక్కును వినియోగించనున్నారు. నామినేషన్‌ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్ ప్రక్రియ చిత్తూరు జిల్లా ఆర్‌వో, కలెక్టర్ హరినారాయణన్ పర్యవేక్షణలో జరగనున్నాయి. అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల కలెక్టర్, జేసీ, డీఆర్‌వోల సమన్వయంతో ఎన్నికల కసరత్తు నిర్వహించనున్నారు.

ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు

జిల్లా	గ్రాడ్యుయేట్ ఓటర్లు	టీచర్ ఓటర్లు
అన్నమయ్య	23,704	1,723
బాపట్ల	26,372	1,728
చిత్తూరు	54,237	3,545
నెల్లూరు	1,09,015	7,993
ప్రకాశం	82,189	5,712
తిరుపతి	87,544	6,187
మొత్తం ఓటర్లు	3,83,061	26,888

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రకాశం –నెల్లూరు– చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ జారీ అయ్యింది. నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతున్నాం. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది. ఎన్నికల కసరత్తులో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి. **– హరినారాయణన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి**

రేపు జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న కరుణకుమార్

చిత్తూరు అర్బన్: జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఐ కరుణకుమార్ అన్నారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 11న జరిగే శనివారం జరిగే లోక్‌అదాలత్‌లో సత్వర న్యాయం అందించడానికి, కేసుల తాకిడిని తగ్గించడానికి అప్పీల్ లేని న్యాయాన్ని పొందేందుకు కచ్చితమైన పాత్రని పోషిస్తున్నామన్నారు. జిల్లా న్యాయ సేవాధికారితోపాటు అనుబంధంగా ఉన్న 13 మండల లీగల్ సర్వీస్ కమిటీలు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఉన్న ప్రాంతీయ కోర్టుల్లో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా జడ్జి భీమారావు నాయకత్వంలో జరిగే ఈ జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

కాలువలో పడి యువకుడి మృతి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్) : బతుకు దెరువు కోసం బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన వలస కూలీ ప్రమాదవశాత్తు తెలుగుగంగ కాలువలో పడి మృతిచెందిన సంఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఎస్ఐ రాఘవేంద్ర కథనం.. బీహార్ రాష్ట్రానికి చెందిన సోను(16) పట్టణంలోని ధర్మరాజుల గుడి సమీపంలో నివాసం ఉంటూ, టైల్స్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం కొన్నలి సమీపంలో టైల్స్ వేయడానికి ముగ్గురు మిత్రులతో కలిసి వెళ్లాడు. ఉదయం కాలకృత్యాలు తీర్చుకుంటుండగా ప్రమాదవశాత్తు తెలుగుగంగ కాలువలో పడి మృతిచెందాడు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

నగరపాలక సంస్థ, తిరుపతి

ఆర్.ఓ.సి. నెం.3803/2022/జి1 తేది. 09-02-2023

పత్రికా ప్రకటన

తిరుపతి కార్యాలయం నగరపాలక సంస్థ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి తుడా సర్కిల్ వరకు మాస్టర్ ప్లాన్ నందు గాంధీ విగ్రహం నుండి కీర్తిశేషులు పి.ఎస్.గురువారెడ్డి గారి ఇంటి వరకు 60 అడుగుల వెడల్పు రోడ్డు కలదు మరియు పి.ఎస్.గురువారెడ్డి గారి ఇంటి నుండి తుడా సర్కిల్ వరకు తుడా ప్రభోదిత మాస్టర్ ప్లాన్ 2040 నందు లేనందువలన ఆ రోడ్డును సర్క్యులేషన్ పాటర్న్ / ఎ.డి.పి. క్రింద 40 అడుగుల వెడల్పు రోడ్డుగా అభివృద్ధి చేయుటకు కౌన్సిల్ తీర్మానము సంఖ్య. నెం.235, తేది. 01.11.2022 నందు తీర్మానము ఆమోదించబడినది. దీని ప్రకారము డ్రాఫ్ట్ సర్క్యులేషన్ పాటర్న్/ఎ.డి.పి. తయారుచేసి దాని ప్రకారము 40 అడుగుల రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ చేయడం జరిగింది. పై కనిన ప్రకారము ఈ దిగువ షెడ్యూలులో కనిన ఖాళీ స్థలములు/భవనములు ప్రజోపయోగార్థమై నగర పాలక సంస్థ తీసుకోవలసి యున్నందున సదరు భూమికి నష్టపరిహారము క్రింద జి.ఓ.యం.యస్. నెం.119 యం.ఎ. అండ్ యు.డి. శాఖ తేది. 29.03.2017 మరియు దాని అమెండ్‌మెంట్స్ ప్రకారము టి.డి.ఆర్. పత్రములు అందజేయుటకు నిర్ణయించడమైనది.

ఈ దిగువ తెలుపబడిన ఖాళీ స్థలములు / కట్టడములను 60 అడుగుల వెడల్పుతో రోడ్డును గాంధీ విగ్రహం నుండి కీర్తిశేషులు పి.ఎస్.గురువారెడ్డి గారి ఇంటి వరకు 60 అడుగుల గల మాస్టర్ ప్లాన్ రోడ్డును మరియు పి.ఎస్.గురువారెడ్డి గారి ఇంటి నుండి తుడా సర్కిల్ వరకు 40 అడుగుల డ్రాఫ్ట్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ చేయబడినది. కావున సదరు ఆస్తులకు సంబంధించిన యజమానులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 15 రోజుల లోపల సదరు భూములకు సంబంధించిన స్వాధీన అనుభవ పత్రములు మరియు అభ్యంతరాలు లేదా సూచనలు వ్రాతపూర్వకముగా సంబంధిత వార్డు సచివాలయములు (26 & 27) మరియు నగరపాలక సంస్థ, తిరుపతి నందు సమర్పించవలెను.

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు గ్రామం: తిరుపతి
మండలం: తిరుపతి అర్బన్ వీధి: నెహ్రూ స్ట్రీట్

60 అడుగుల రోడ్డుకు సంబంధించిన ప్రభావిత భూమి వివరములు

వ. సంఖ్య	సర్వే నెం.	యజమాని పేరు సర్వ శ్రీ / శ్రీమతి	భూస్థితి	రిమార్కులు
1	4622 & 4623	ఎస్.ఉదయకుమార్ ఎస్.జయకుమార్	ఖాళీ స్థలం	
2	4621	ఎం.కవిత భర్త ఎం.బుజ్జిరెడ్డి	భవనం	
3	4620	పి.శ్రీధర్, పి.మధుసూదన్ పి.ద్వారకనాథ్	భవనం	
4	4619	సౌందరరాజన్ తండ్రి కె.రాఘవ అదారి, కె.ఎల్.నరసింహాచారి	భవనం	
5	4618	టి.ఇ.కస్తూరి	భవనం	
6	4599	పి.అభిషేక్ రెడ్డి తండ్రి పి.కిషోర్ రెడ్డి	భవనం	
7	4583 & 4584 & 4585	డి.రామనాథ్ భట్, డి.శ్రీనివాసభట్ డి.గిరీషా భట్, డి.శ్రీకాంత్ భట్	భవనం	
8	4583 & 4584 & 4585	డి.రామనాథ్ భట్ డి.శ్రీనివాస భట్ డి.గిరీషా భట్, డి.శ్రీకాంత్ భట్	భవనం	
9	4564/2	రవీంద్ర రెడ్డి	భవనం	
10	4564-2	జి.సూర్యనారాయణరెడ్డి	భవనం	
11	4563	ఆర్.ఎస్.కుమార్ శంకర్ సురేష్	భవనం	
12	4563	పి.మురళీకృష్ణ రెడ్డి తండ్రి పి.శివనారాయణరెడ్డి	భవనం	
13	4563	జి.సి.కృష్ణ రెడ్డి పొలిగోరు సుబ్రహ్మణ్యంరెడ్డి	భవనం	
14	4563	పి.దశరథరామిరెడ్డి	భవనం	
15	4563	పి.ప్రసాద్‌రెడ్డి, పి.లక్ష్మి	భవనం	
16	4563	పి.మురళి	భవనం	
17	4528	ఎస్.యాసిన్	భవనం	
18	4528	ఏ.కమలమ్మ	భవనం	
19	4087	డి.రోహన్ రెడ్డి	భవనం	
20	3836	జయ లక్ష్మమ్మ	భవనం	
21	3836	ఎస్.వెంకటేశ్వర్లు	భవనం	
22	3836	టి.లోకేశ్వరి, డి.మురళి	భవనం	
23	3836	టి.తిమ్మారెడ్డి	భవనం	
24	3836	జయభరత్ రెడ్డి	భవనం	
25	3838	డి.సుజాతమ్మ	భవనం	
26	4069	టి.చంద్రశేఖర్ రెడ్డి	భవనం	
27	4069	కె.హేమలత	భవనం	
28	4069	టి.చంద్రశేఖర్ రెడ్డి	భవనం	
29	4069	టి.చంద్రశేఖర్ రెడ్డి	భవనం	
30	4069	టి.వెంకటేష్ రెడ్డి	భవనం	
31	4069	టి.రామచంద్ర రెడ్డి	భవనం	
32	4069	డి.చంద్రశేఖర్ రెడ్డి	భవనం	
33	4069	డి.మునికృష్ణ రెడ్డి	భవనం	
34	4069	ఎం.ఉమామహేశ్వర్‌రెడ్డి	భవనం	
35	4069	ప్రభాకర్ రెడ్డి	భవనం	కోర్టు కేసు
36	4069	రమేష్ రెడ్డి	భవనం	
37	4069	వరలక్ష్మి	భవనం	
38	4069	టి.సరోజమ్మ	భవనం	
39	4069	చదలవాడ కృష్ణమూర్తి	భవనం	
40	4069	ఏ.ఎం.వేలు ముదిలీర్	ఖాళీస్థలం	
41	4073	వై.శ్రీరాములురెడ్డి భర్త పద్మావతి	భవనం	
42	4073	పి.అభిషేక్‌రెడ్డి, పి.హరిప్రకాష్‌రెడ్డి పి.కార్తీక్ శక్తి తండ్రి పి.కిషోర్‌రెడ్డి	భవనం	
43	4073	చదలవాడ కృష్ణమూర్తి	భవనం	
44	4073	పి.అభిషేక్ రెడ్డి, పి.హరిప్రకాష్‌రెడ్డి పి.కార్తీక్ శక్తి తండ్రి పి.కిషోర్‌రెడ్డి	భవనం	

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు గ్రామం: తిరుపతి
మండలం: తిరుపతి అర్బన్ వీధి: పెద్దకాపు లేఔట్, తాతయ్యగుంట

40 అడుగుల రోడ్డుకు సంబంధించిన ప్రభావిత భూమి వివరములు

వ. సంఖ్య	సర్వే నెం.	యజమాని పేరు సర్వ శ్రీ / శ్రీమతి	భూస్థితి	రిమార్కులు
1	3910	పి.అభిషేక్, పి.శిరీష & పి.కార్తీక్‌శక్తి, పి.హరిప్రకాష్	ఖాళీ స్థలం	
2	3910	కె.రజని & హర్ష	భవనం	
3	3910	పి.గోపికృష్ణ	భవనం	కోర్టు కేసు
4	3911	ఇ.కృష్ణయ్య	భవనం	
5	3911	ఇ.కృష్ణయ్య	భవనం	
6	3912	ఇ.చెంగమ్మ	భవనం	
7	3912	ఇ.భాస్కర్	భవనం	
8	3912	ఏ.బుజ్జమ్మ, లేట్ బలరాం	భవనం	
9	3912 & 3913	ఇ.సురేష్ & ఇ.కిషోర్	భవనం	
10	3913	ఇ.వెంకటేష్	భవనం	
11	3914 & 3915	సరణ అపార్ట్‌మెంట్	భవనం	
12	4036	దొరబాబు	భవనం	
13	4036	కృష్ణమూర్తి	భవనం	
14	4036	రమేష్ రెడ్డి & ఎస్.కుమారి	భవనం	
15	4036	సాగరిక	భవనం	
16	4036	సురేష్	భవనం	
17	4036	ఇ.బలరామయ్య మరియు ఇ.బుజ్జమ్మ	భవనం	
18	4036	మాధవ మండడి	భవనం	
19	4036	టి.జి.వెంకటకృష్ణ	భవనం	
20	4036	శివానంద రెడ్డి	భవనం	
21	4036	మునికృష్ణ రెడ్డి.ఎ	ఖాళీ స్థలం	
22	4036	చంద్రమాచారి	భవనం	
23		నేరాలమ్మ మందిరం	గుడి	
24	4047/2	పి.సుబ్రమణ్యం	భవనం	
25	4047/2	కృష్ణమాచారి	భవనం	
26	4048	లేట్ సరోజమ్మ, రమేష్	భవనం	
27	4048	చెంగయ్య	భవనం	
28	4048	గోపాలకృష్ణ	భవనం	
29	4048	మునికుమార్	భవనం	
30	4048	మహ్మద్ కరీం	భవనం	
31	4048	లేట్ కాంతమ్మ	భవనం	
32	4048	లేట్ సరోజమ్మ, రమేష్	భవనం	
33	4048	సుబ్బమ్మ	భవనం	
34	4048	భరణి యాదవ్	భవనం	
35	4048	నాయుడు	భవనం	
36	4048	ఎం.సునంద	భవనం	
37	4048	రమేష్	భవనం	
38	4048	బాలాజీ గుప్తా	భవనం	
39	4048	బాలాజీ	భవనం	కోర్టు కేసు
40	4048	పి.రుక్మిణి	భవనం	
41	4048	గంగమ్మ గుడి	భవనం	
42	4048	ద్వారకనాథ్	భవనం	
43	4048	నవీన్ కుమార్ రెడ్డి	భవనం	
44	4048	సుధావతి	భవనం	
45	4048	శంకర్ రెడ్డి	భవనం	
46	4048	వెంకట రమణారెడ్డి	భవనం	
47	4048	పద్మాకర్	భవనం	
48	4048	జె.కె.విజయ్ బాబు	భవనం	
49	4048	చంద్రమౌళి	భవనం	
50	4048	ఉదయ్ కుమార్ రెడ్డి	భవనం	
51	4049	ఎస్.ఎస్.నాయుడు & ఎ.రేవతి	భవనం	
52	4049	ఈశ్వర్ రెడ్డి	భవనం	
53	4049	డి.గంగులమ్మ	భవనం	
54	4049	పి.లక్ష్మి	భవనం	
55	4049	గిరిధర్ రెడ్డి.పి	భవనం	
56	4049	రాజేంద్ర	భవనం	
57	4049	హిరాలాల్ శర్మ	భవనం	
58	4049	కె.మునిరాజా	భవనం	
59	4049	పి.లక్ష్మి	భవనం	
60	4049	నాగరాజ శెట్టి	భవనం	
61	4049	కృష్ణంరాజు	భవనం	
62	4049	ఎం.వెంకటేశ్వర్లు	భవనం	
63	4049	వి.మునికుమారి	భవనం	
64	4049	జానీబాషా	భవనం	
65	4049	ఎస్.నిలుఫర్	భవనం	
66	4049	గురవారెడ్డి (మార్కెట్)	భవనం	
67	4049	ఆయత్	భవనం	
68	4047	అనిత (శంకర్ రెడ్డి)	భవనం	
69	4047	సుశీలమ్మ	భవనం	
70	4047	ఆంజనేయులు	భవనం	
71	4047	నాగేంద్ర	భవనం	
72	4047	కళ్యాణి, జానకి, అన్నపూర్ణ	భవనం	
73	4054	పరశురాం రెడ్డి	ఖాళీ స్థలం	
74	4054 & 4055	జయభరత్ రెడ్డి	ఖాళీ స్థలం	
75	4054 & 4055	హరిత టవర్స్	భవనం	
76	4054 & 4055	జయభారత్ రెడ్డి	ఖాళీ స్థలం	
77	4054 & 4055	తిమ్మా రెడ్డి	ఖాళీ స్థలం	
78	4055 & 4056	పి.అభిషేక్, పి.షిరీషా & పి.కార్తీక్ శక్తి	ఖాళీ స్థలం	
79	4056 & 4059	పి.అభిషేక్, పి.షిరీషా & పి.కార్తీక్ శక్తి & పి.హరిప్రకాష్	ఖాళీ స్థలం	
80	4060	ద్వారకా శ్రీనివాస్	భవనం	
81	4061	కె.భాస్కర్	భవనం	
82	4061	వి.గోపాల్ రెడ్డి & వి.మదన్ మోహన్ రెడ్డి	భవనం	
83	4062	లేట్ ఎస్మణి	భవనం	కోర్టు కేసు
84	4063, 4064 & 4065	హేమంత్ కుమార్	భవనం	
85	4063, 4064 & 4065	బి.వసంత	భవనం	
86	4064 & 4065	జి.హరికృష్ణ	భవనం	
87	4066 & 4067	బి.అభిషేక్, పి.శిరీష, పి.కార్తీక్‌శక్తి, పి.హరిప్రకాష్	ఖాళీస్థలం	
88	4069/1బి	మంజుల	భవనం	కోర్టు కేసు
89	4069/1బి	బాద్రినాథ్	భవనం	
90	4069/1బి	రోజంబా	భవనం	
91	4069/1బి	హేమంత్ రెడ్డి	భవనం	కోర్టు కేసు

కమీషనర్, నగరపాలక సంస్థ, తిరుపతి

సైబర్ క్రైమ్‌పై అవగాహన అవసరం



సదస్సును ప్రారంభిస్తున్న అశోకరాజు, రామరాజు తదితరులు

నారాయణవనం: సైబర్ నేరగాళ్ల మోసాలపై అవగాహన కలిగి ఉండాలని పలువురు సూచించారు. సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో సైబర్ క్రైమ్‌పై పోలీసుశాఖ, హైదరాబాద్‌కు చెందిన సైబర్ పీస్ పౌండేషన్‌లు సంయుక్తంగా అవగాహన సదస్సును నిర్వహించాయి. పుత్తూరు డీఎస్పీ రామరాజు, కళాశాలల చైర్మన్ డాక్టర్ అశోకరాజు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. అనంతరం అశోకరాజు మాట్లాడుతూ చదువుకున్న వారే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నష్టపోతున్నారన్నారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి మాట్లడుతూ తిరుపతి జిల్లా పోలీస్ శాఖ మొబైల్ హాక్ యాప్‌ను అభివృద్ధి చేసిందన్నారు. డబ్బు పోగొట్టుకున్న వారు 9490617873 వాట్సాప్ నంబరుకు హాయ్ అని మెస్సేజ్ పంపితే చాలన్నారు. పుత్తూరు డీఎస్పీ రామరాజు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రిన్సిపాళ్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ జనార్దన్ రాజు, పుత్తూరు రూరల్ సీఐ సురేష్‌కుమార్, ఎస్‌ఐలు పరమేశ్వరనాయిక్ (నారాయణవనం), శ్రీకాంత్‌రెడ్డి (శ్రీకాంత్‌రెడ్డి), సునీల్ (కేవీబీ పురం) పాల్గొన్నారు.

తిరుపతిలో వెల్‌నెస్ సెంటర్

– ఎంపీ వినతి.. కేంద్ర మంత్రి హామీ



కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ గురుమూర్తి

తిరుపతి మంగళం : తిరుపతిలో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుచేయాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖామాత్యులు మన్సుఖ్ మాండవీయను ఎంపీ గురుమూర్తి కలిశారు. తిరుపతి సమీపంలోని సీజీహెచ్ఎస్ కేంద్రాలకు వెళ్లాలంటే సుమారు 200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా చికిత్స ఖర్చు భరించలేని ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని కేంద్ర మంత్రికి వివరించారు. పరిసర ప్రాంతాల్లో సుమారు 15 వేల మంది కేంద్ర సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసినవారు ఉన్నారని తెలిపారు. ఆ వివరాలు మొత్తం ఎంపీ ఆయనకు అందజేశారు. దాంతో స్పందించిన కేంద్ర మంత్రి తిరుపతిలో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు అంగీకారం తెలిపినట్లు ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

ప్రత్యేక మెజిస్ట్రేట్‌కు అదనపు బాధ్యతలు



వీఎం శ్రీనివాసులు

తిరుపతి లీగల్ : తిరుపతి 2వ ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు మెజిస్ట్రేట్‌గా ఉన్న వీఎం శ్రీనివాసులును స్థానిక మొదటి ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు ఇన్‌చార్జి మెజిస్ట్రేట్‌గా అదనపు బాధ్యతలు ఇస్తూ జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఇన్ని రోజులు మొదటి ప్రత్యేక కోర్టు మెజిస్ట్రేట్‌గా ఉన్న సుబ్బలక్ష్మి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు.

ఆపరేషన్ స్వేచ్ఛను అమలు చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: ఆపరేషన్ స్వేచ్ఛను అమలు చేయాలని కార్మిక కమిషనర్‌కు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్మిక కమిషనర్ కృష్ణారెడ్డి, ఉప కార్మిక కమిషనర్ బాలు నాయక్, భవన నిర్మాణరంగ సహాయ కమిషనర్ చిన్న లాలాప్ప తదితరులు పాల్గొన్నారు.

చిట్‌ఫండ్ కంపెనీకి వడ్డన

తిరుపతి లీగల్ : రెండు వేర్వేరు కేసుల్లో శ్రీరామ్ చిట్స్ ఫిర్యాదికి పరిహారం చెల్లించాలని తిరుపతి జిల్లా వినియోగదారుల కమిషన్ గురువారం తీర్పు చెప్పింది. వివరాలు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా, కలకడ మండలం, తోటమాలపల్లెకు చెందిన జి.నాగరాజు కలకడకు చెందిన ఎం.వెంకటేశ్వరనాయుడు అనే ఏజెంట్ ద్వారా తిరుపతిలోని శ్రీరామ్ చిట్స్‌లో నాలుగు చిట్స్ వేశాడు. 2014 లో రూ.10 లక్షల చిట్‌ను పాడాడు. మధ్యలో అతను మృతి చెందగా.. చిట్ సంస్థ వివిధ రూపాల్లో సొమ్మును పట్టుకుని నాగరాజు కుమారుడు సునీల్‌కుమార్‌కు రూ.6.5 లక్షల చెక్కును ఇచ్చింది. ఆ సొమ్మును ఏ బ్యాంకులో డ్రా చేసుకోవాలని కానీ, చెక్కు డేట్‌ను కానీ రాయకుండా ఏజెంట్ ఇచ్చారు. అదేవిధంగా మరో రూ.10లక్షల చిట్ 2015 జూన్ 12న పాడగా.. రూ.6,69,750 విలువ చేసే చెక్కును సునీల్ కుమార్‌కు ఇచ్చారు. ఆ చెక్కులో కూడా అదేవిధంగా ఉంది. అయితే చిట్‌కు సంబంధించిన కొన్ని పత్రాలను ఏజెంట్ వెంకటేశ్వరనాయుడు ఇవ్వలేదు. దీనిపై వారి మధ్య మనస్పర్థలు వచ్చాయి. రెండు చెక్కులపై చిట్ సిబ్బంది సేవాలోపానికి పాల్పడ్డారని సునీల్‌కుమార్ వినియోగదారుల కమిషన్‌లో చిట్‌ఫండ్ సంస్థతో పాటు ఏజెంట్‌పై ఫిర్యాదు దాఖలు చేశాడు. పరిశీలించిన కమిషన్ అధ్యక్షుడు పార్థసారథి, కమిషన్ సభ్యులు నాగశేఖర్‌రెడ్డి, స్నేహలత చిట్‌ఫండ్ సంస్థ రూ.14 లక్షల 22 వేలను 2019 అక్టోబర్ 13 నుంచి 9 శాతం వడ్డీలెక్కన ఫిర్యాదికి చెల్లించాలని తీర్పు చెప్పారు.